RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 388 పేజీలు : 5 వెల: రూ : 2 మంగళవారం , 18- జూన్ 2024

## 'రాయ్‌బరేలి'కే రాహుల్‌గాంధీ..



### 'వాయనాడ్'లో పోటీకి ప్రియాంకాగాంధీ

కావాస్తవ తెలంగాణ న్యూస్ : ంగ్రెస్ ముఖ్య నేత రాహుల్‌గాంధీ కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానాన్ని వదులుకోనున్నట్లు ప్రకటించారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నుంచి ఎంపీగా కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు. అయితే రాహుల్‌గాంధీ రాజీనామా చేస్తున్న వాయనాడ్ నుంచి ఆయన సోదరి ప్రియాంకాగాంధీ బరిలో దిగనున్నారు. ఆమె తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు.సోమవారం సాయంత్రం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఆ పార్టీ అగ్రనేతలు సమావేశ-మయ్యారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఎంపీ రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, మరో ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే ఇటీవల రాహుల్‌గాంధీ గెలిచిన రెండు ఎంపీ స్థానాల్లో దేన్ని వదులుకోవాలనే విషయంలో నిర్ణయం తీసుకున్నారు.అనంతరం ఆ నిర్ణయాన్ని మీడియాకు ప్రకటించారు. తాను వాయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేసి, రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు రాహుల్‌గాంధీ చెప్పారు. వాయనాడ్ స్థానాన్ని వదులుకున్నప్పటికీ అక్కడి ప్రజలతో తన అనుబంధం కొనసాగుతుందని చెప్పారు. రాయ్‌బరేలీ, వాయనాడ్‌లలో ఏ స్థానాన్ని వదులుకోవాలనే విషయాన్ని తేల్చుకోవడానికి తాను చాలా కష్టపడాల్సి వచ్చిందని అన్నారు.

## భారత్‌తో కలిసి పనిచేస్తాం : కెనడా ప్రధాని ట్రూడో



వాస్తవ తెలంగాణ న్యూస్ : భారత్-కెనడా సంబంధాలు అంతంతమాత్రంగా ఉన్న సమయంలో ఇరు దేశాల అధినేతలు కలుసుకున్నారు. జీ-7 దేశాల సదస్సు సందర్భంగా ఇటలీలో ఇద్దరూ భేటీ అయ్యారు. భేటీ అనంతరం కెనడా ప్రధాని జస్టిన్ జస్టిన్ ట్రూడో మాట్లాడుతూ.. ముఖ్యమైన అంశాలపై భారత్‌తో కలిసి పనిచేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు.ఇరు దేశాలు కలిసి పనిచేయాల్సిన సున్నితమైన అంశాల జోలికి తాను వెళ్లడం లేదని, అయితే కలిసి పని చేయడానికి కట్టుబడి ఉన్నామని ట్రూడో చెప్పారు. భవిష్యత్తులో చాలా ముఖ్యమైన పనులను తాము డీల్ చేస్తామని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ కెనడా ప్రధాని ట్రూడోతో కరచాలనం చేస్తున్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోను జీ7 సదస్సులో కలిశాను' అంటూ ఆ ఫోటోకు క్యాప్షన్ జతచేశారు.మరోవైపు కెనడా ప్రధాని కార్యాలయం కూడా దీనిపై స్పందించింది. ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక అంశాలపై సంక్షిప్తంగా చర్చించారని పేర్కొంది. మోదీ తిరిగి ప్రధానిగా ఎన్నిక కావటంతో ట్రూడో శుభాకాంక్షలు తెలిపారని వెల్లడించింది. జీ20 సదస్సు తర్వాత కెనడా ప్రధాని భారత్‌పై నేరుగా ఆరోపణలు చేయడంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు నెలకొన్నాయి.

## తెలంగాణలో భారీ వర్షం..



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఈ నెల 23 వరకు తెలంగాణలో తేలికపాటి నుంచి మో-స్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉ ందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మె-రుపులు గాలులతో వర్షం కురుస్తుందని తెలిపింది.గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 18 నుంచి 24న ఉదయం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉ ండగా.. గడిచిన 24గంటల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు సిద్దిపేట, సంగారెడ్డి, భువనగిరి, కొత్తగూడెం, ఖమ్మంతో పాటు పలు జిల్లాలతో పాటు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

## ఏడు మండలాలను ఏపీలో కలిపేలా చేశా

### : ఏపీ సీఎం చంద్రబాబు



వాస్తవ తెలంగాణ న్యూస్ : పట్టుబట్టి తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో కలిపేలా చేశానని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టును సోమవారం చంద్రబాబు సందర్శించారు. అధికారులతో కలిసి ఆయన ప్రాజెక్టును కలియదిరిగారు. అక్కడి పరిస్థితులపై విచారం వ్యక్తం చేశారు. పోలవరంపై పరిస్థితులపై సమీక్షించిన ఆయన.. మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2019లో టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి 72శాతం పనులు పూర్తయితే.. ఐదేళ్లలో నాశనం చేశారంటూ మండిపడ్డారు. ప్రాజెక్టు ఏపీకి ఒకవరమని భావించి ఆ రోజున శ్రద్ధ వహించామని.. ప్రా-జెక్టును పూర్తిచేసి నదులను అనుసంధానం చేయగలిగితే కరువనే మాట లేకుండా పోతుందన్న ఆలోచనతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లామన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలిచిందని.. ఢిల్లీలో ఎన్డీయే కూటమి గెలిచిందని.. తనకున్న అనుభవం, ముందుచూపుతో పోలవరంపై ముందడుగువేశామన్నారు. ఆ సమ-యంలో పోలవరం ముంపునకు గురయ్యే ఏడు మండలాలు తెలంగాణలో ఉన్నాయన్న ఆయన.. ఆ మండలాలు ఏపీకి ఇవ్వకపోతే పోలవరం ముందుకెళ్లే పరిస్థితి లేదన్నారు. 2014లో జూన్ 2న రెండు రాష్ట్రాలు విడిపోయి నోటిఫై అవుతాయన్న ఆయన.. ఒక్కసారి నోటిఫై అయ్యాక.. తెలంగాణ ఒప్పుకుంటేనే ఆ ఏడు గ్రామాలు ఏపీలో కలుస్తాయని.. అందుకే, రెండు రాష్ట్రాలు నోటిఫై కాకముందే పట్టుబట్టి మరీ కేంద్రంతో ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో కలిసేలా చేశానని.. రాష్ట్రపతికి నచ్చచెప్పి ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చామని.. దేశ చరిత్రలో ఇలా జరుగడం ఇదే ప్రథమమన్నారు.ఆర్డినెన్‌తోనే ఏపీలోకి ఏడు మండలాలు.ఆ ఆర్డినెన్స్ ద్వారానే ఏడు మండలాలు ఏపీలో కలిశాయని.ఆ మండలాలతోనే పోలవరం ప్రాజెక్టును కట్టగలిగామన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొందని.. 2005లో ఈ ప్రాజెక్టును వైఎస్ ప్రారంభించగానే.. అవకతవకలు జరిగాయని.. కాంట్రాక్టులను రద్దు చేయడంతో ప్రా-జెక్టు అటకెక్కిందన్నారు. రైట్ మెయిన్ కెనాల్, లెఫ్ట్ మెయిన్ కెనాల్ తవ్వకాల అంశంపై కొందరు కోర్టుకెళ్లారని.. ఆ తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో టెండర్లు పిలిచినా.. చివరికి 2014లో రాష్ట్ర విభజన జరిగాక దీన్ని జాతీయ ప్రాజెక్టుగా విభజనచట్టంలో చేర్చారన్నారు. 1940 ప్రాంతంలోనే బ్రిటీష్ వారు ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేశారని.. అప్పటి నుంచి ఇది ముందుకీ, వెనక్కీ ఊగిసలాడుతోందన్నారు. అప్పట్లో 300 నుంచి 700 టీఎంసీల సామర్థ్యంతో బాగా ఎత్తు పెంచి కట్టాలనుకున్నారని.. కానీ, చివరికి 45.72 మీటర్ల ఎత్తుతో 194 టీఎంసీల సామర్థ్యంతో పోలవరం

## తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు.

తెలంగాణలో పెద్ద ఎత్తున ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 28 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎం రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. రెండు రోజుల క్రితం 20 మంది %ఖూూ%లను బదిలీ చేసిన తెలంగాణ ప్రభుత్వం.. తాజాగా 28 మంది %ఖూూ% అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసింది. ఎన్నికలు పూర్తికావడంతో త్వరలోనే మరికొంతమంది అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది. మొత్తం బదిలీ అయిన వారిలో కొందరిని డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి రానున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించి ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. బదిలీ అయిన జాబితాలో చాలా మంది సీనియర్ నేతలతోపాటు కొత్తగా బాధ్యతలు తీసుకున్న వారు కూడా ఉన్నారు. కేవలం ఒక డిపార్ట్ మెంట్ కు మాత్రమే పరిమితం చేయకుండా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, సైబర్ సెక్యూరిటీస్, యాంటీ నార్కోటిక్ బ్యూరో ఇలా అనేక శాఖల్లో పనిచేస్తున్న ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలో బదిలీ అయిన ఐపీఎస్□లు..

జగిత్యాల ఎస్పీగా అశోక్‌కుమార్
సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్
హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే
జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాసరావు
మహబూబ్‌నగర్ ఎస్పీగా జానకి ధరావత్
ఆసిఫాబాద్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు
బాలానగర్ డీసీపీగా కె.సురేశ్ కుమార్
సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా హర్షవర్ధన్
సీఐడీ ఎస్పీగా విశ్వజిత్
శంషాబాద్ డీసీపీగా బి. రాజేష్
వికారాబాద్ ఎస్పీగా కె.నారాయణరెడ్డి
ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్
నల్గొండ ఎస్పీగా శరత్ చంద్రపవార్
మేడ్చల్ జోన్ డీసీపీగా ఎన్.కోటిరెడ్డి
ఆదిలాబాద్ పీటీసీ ఎస్పీగా నితికా పంత్




సికింద్రాబాద్
రైల్వే ఎస్పీగా చందనా దీప్తి
వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా
హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీగా సాధన రష్మి పెరుమాళ్
హైదరాబాద్ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా సాయి చైతన్య
జనగామ వెస్ట్ జోన్ డీసీపీగా బి.మహేంద్ర నాయక్
మంచిర్యాల డీసీపీగా ఎ. భాస్కర్
డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని

# మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



రామంతపూర్, జూన్ 17( వాస్తవ తెలంగాణ ): ఓల్డ్ రామంతపూర్ లోని అంబేద్కర్ కమిటీ హాల్ లో ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ముందుకెళ్లాలని కుట్టు మిషన్ నేర్చుకోవడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగాను వాళ్లు ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా పనిచేసుకుంటూ డబ్బులు సంపాదించొచ్చు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ ఉచిత కుట్టుమిషన్ తరగతులను వనిత జీవన్ సంస్థ ఆధ్వర్యంలో ఆకుల సుభాషిని నేతృత్వంలో శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగయ్య, బొడ్డుపల్లి ఆనంద్, కొంగర శ్రీనివాస్, అల్లాడి నిరంజన్ గౌడ్, రాపోలు శ్రీనివాస్, డప్పు అంజయ్య, మల్లికార్జున్, ట్రైనింగ్ టీచర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు




# మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రారంభించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



రామంతపూర్, జూన్ 17( వాస్తవ తెలంగాణ ): ఓల్డ్ రామంతపూర్ లోని అంబేద్కర్ కమిటీ హాల్ లో ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ముందుకెళ్లాలని కుట్టు మిషన్ నేర్చుకోవడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగాను వాళ్లు ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా పనిచేసుకుంటూ డబ్బులు సంపాదించొచ్చు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ ఉచిత కుట్టుమిషన్ తరగతులను వనిత జీవన్ సంస్థ ఆధ్వర్యంలో ఆకుల సుభాషిని నేతృత్వంలో శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగయ్య, బొడ్డుపల్లి ఆనంద్, కొంగర శ్రీనివాస్, అల్లాడి



నిరంజన్ గౌడ్, రాపోలు శ్రీనివాస్, డప్పు అంజయ్య, మల్లికార్జున్,



ట్రైనింగ్ టీచర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు


# విష్ణు డిజిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, జూన్ 17 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ భగాయత్ లోని లక్కీ క్రికెట్ బాక్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విష్ణు డిజిటల్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విష్ణు డిజిటల్స్ తనకంటూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. సరికొత్త ఉరవడిని ఉనికి పుచ్చుకొని అందరి ఆధార అభిమానాలు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ , గంధం నాగేశ్వర్ రావు, మక్తల శేఖర్ ఉప్పల్ డివిజన్ నాయకులు జెట్టా కిషోర్, నిరంజనా చారి, సుక్క కిరణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, జూన్ 17( వాస్తవ తెలంగాణ ): బక్రీద్ పర్వదినం సందర్భంగా కాప్రా మజీద్ లో జరిగిన ప్రార్థనల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోంది అని దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం,ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఎల్లప్పుడూ మత సామ-రస్యం వెల్లివిరియాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరి సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బద్రుద్దిన్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, రహీమ్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గోశాల, యోగశాల స్థల కేటాయింపు కై పూర్తి సహకారం అందిస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, జూన్ 17( వాస్తవ తెలంగాణ ): టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తపస్య ఫౌండేషన్ ఉప్పల్ ఆచార్యవేద సింధు , బొల్లా విజయ్ కుమార్ లతో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి గోశాల, యోగశాల కు ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలుగా స్పందిస్తూ వెంటనే తన లెటర్ హెడ్ ద్వారా కలెక్టర్ కి దరఖాస్తు చేస్తానని, ప్రభుత్వం స్థలం కేటాయించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మహేందర్ జైస్వాల్, పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్ లో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





రామంతపూర్, జూన్ 17( వాస్తవ తెలంగాణ ):రామాంతపూర్ డివిజన్ పరిధిలోని సత్యానగర్ ,రవిందర్ రెడ్డి నగర్,లక్ష్మి శ్రీకాంత్ నగర్,శ్రీనగర్ కాలనీలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం పర్యటించారు. డివిజన్ పరిదిలోని కొత్తగా ఏర్పడ్డ పలు కాలనీలలో సరైన రోడ్లు ,డ్రైనేజీ,పైపులైన్లు,మంచినీరు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందిపడుతున్నామని కాలనీ వాసులు ఎమ్మెల్యే కి సమస్యలను తెలిపారు. అనంతరం సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా కాలనీ లలో డ్రైనేజ్ పైపులైన్ ,రోడ్లు ,తాగునీరు సమస్యలను పరిష్కరించటంతో పాటు,పారిశుద్ధ నిర్వహణ మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ,కాలనీ లో సమస్యలు ఉంటే తన దృష్టికి తిసుకువస్తే వెంటనె పరిష్కరించేందుకు చర్యలు తిసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు,శంకర్ , సూరం శంకర్,మహేందర్ ,సంధ్య ,లక్ష్మి ,సాగర్,ప్రశాంత్ గౌడ్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,మద్దురి శ్రీనివాస్,విజయలక్ష్మి ,ముత్యాల మధు,ప్రవీణ్ ,సంతోష్, కాలనీ వాసులు కృష్ణ రెడ్డి ,వెంకట చారి ,సతీష్, పందు ,సోమయ్య ,రమేష్ ,ధనుంజయ్ ,సిద్ధిరాములు,తదితరులు పాల్గోన్నారు.



# వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలి..!

## -ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్

హైదరాబాద్, జూన్ 17( వాస్తవ తెలంగాణ ):కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడాన్ని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్ తప్పుపట్టారు. విద్య సంవత్సరం ప్రారంభమై రోజులు గడు-స్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫమైందన్నారు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో మరియు కళాశాలల యాజమాన్యలు ఫీజుల పేరిట లక్షల్లో వసూళ్లు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరును వారు తప్పుపట్టారు. విద్యకు పెద్దపీట వే-స్తున్నాం అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప విద్యాశాఖకు ఒక మంత్రిని నియమించుకోవాలని సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని వారు మండి పడ్డారు. కార్పొరేట్ ప్రైవేటు



పాఠశాలల యాజమాన్యాలతో కుమ్మక్కైన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు .

## భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలం "స్వచ్ఛందంగా బంద్".





శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా శివ్వంపేట మండలం బక్రీద్ పండుగ సందర్భంగా మొన్న మెదక్ పట్టణంలో ఆవులను తరలిస్తున్న సందర్భంలో బీజేపీ, బీజేవైఎం, హిందూ వాహిని, గోరక్షక్ నాయకులు ఆవులు ఉన్న వాహనాన్ని అడ్డుకోవడం జరిగింది. అందుకు గాను కొందరు వ్యక్తులు బిజెపి, గోరక్షక్ నాయకులపై కత్తులతో దాడి చేయడం జరిగింది. ఈ విషయమై నిన్న మెదక్ పట్టణంను స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. కావున అధికార కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే కనుసైగల్లో మెదక్ పోలీసులు ఒక వర్గం వారికి వత్తాసు పలుకుతూ మరొక వర్గం వారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయమై బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు మరియు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా ఈరోజు మెదక్ జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా శివ్వంపేట మండలంలో కూడా స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల, మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా ఎస్టీ మోర్చ ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు కొండల్ రావు, యువ నాయకులు శ్యామ్, భజరంగీ సురేష్, అంజి, తేజ, లోకేష్, సుధాకర్, రాంసింగ్ నాయక్, నవీన్, కృష్ణ, శ్రీకాంత్, అశోక్, శేఖర్, నాగరాజు, గొల్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ బందోబస్తు పరిశీలించిన : డిసిపి శ్రీనివాసరావు

కూకట్పల్లి (వాస్తవ తెలంగాణ ) :బక్రీద్ పండుగ పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించిన బాలనగర్ జోన్ డిసిపి శ్రీనివాసరావు. సోమవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి మూసపేట ప్రాంతంలోని జామా మజీద్ ముందు బందోబస్తు ఏర్పాటులను డిసిపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని సూచించారు. బక్రీదు పండుగ ఇబ్రహీం దాతృత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సత్యనారాయణ కూకట్పల్లి ఏసిపి శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నగేష్, వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రేమ్ సాగర్, దీక్షిత, క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని రాగదేశాలు లేకుండా మతసామరాస్యంగా జరుపుకోవాలని తెలిపారు. ముస్లిం సోదరులు ఈ పండుగ రోజు వారికి కలిగిన దాంట్లో కొంత భాగం ఇతరులకు సాయం చేయడంతో పాటు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకుంటారని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ముస్లిం సోదరులు ప్రార్థించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో యువతకు ప్రత్యేక స్థానం: కాంగ్రెస్ నేత శేరీ సతీష్ రెడ్డి



కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ప్రతినిధి )కూకట్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే యువతకు పార్టీ ప్రత్యేక స్థానం తగిన గుర్తింపు ఇస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి అన్నారు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో యువతను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సహకారంతో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కండి శ్రావణ్ తో చర్చించి నియోజకవర్గం సాయి మరియూ డివిజన్ నూతన కమిటీని వేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శులుగా జేరిపటి రాజు,ఎండీ రావుఫ్, యువజన కార్యదర్శిగా వినయ్ గౌడ్ , యువజన సహాయ కార్యదర్శి గా హరి, ఫతేనగర్ డివిజన్ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ లను నూతనంగా నియమించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ లో యువతకు మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యువతను కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు యువతకు అండగా ఉంటుదని నియోజకవర్గంలో ఇంకా ఎవరైతే ఉన్నారో వారికి కూడా రాబోయే రోజులో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ, మైఖేల్, ఫణీంద్ర, మహిళ నాయకురాలు రజిత, జోజమ్మ, కుమ్మ బాబు, లోగి రాజు, బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన, సోనూ, రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఒకటే ఉంటే చాలదు విద్యార్థులకు క్రీడలు కూడా ముఖ్యమే.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డి పల్లి లోని సోమవారం బ్లాక్ బెల్ట్ ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోన వేణుగోపాలకృష్ణ అన్నారు. మార్షల్ ఆర్ట్స్, ప్రతిభా కావలసిన విద్యార్థులకు సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి లో సోమవారం బ్లాక్ బెల్ట్ ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న యుగంలో ఆడపిల్లలు గాని మగ పిల్లలు గాని మార్షల్ ఆర్ట్స్ కరాటే లో ప్రతిభవంతులై ఉండాలని ఆయన తెలిపారు. చదువుకుంటే నాలెడ్జి వస్తుంది మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని అరికట్టే మార్గం ఉంటుంది అని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆత్మ రక్షణ కొరకు ఆడపిల్లలు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే బాగుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ ట్స్ అధికారులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు వారి బంధువులు అన్నదానం చేశారు 48 వారాలుగా అన్నదాన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు పట్నం మాణిక్యం ఫౌండేషన్ సభ్యులు రవితేజ తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా ప్రతి సోమవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని రవితేజ తెలిపారు. జిల్లా కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి రోగులు వారి బంధువులకు అన్నదానం చేయడం ఆనవాయితీగా చేసుకున్నామని వారు తెలిపారు. అన్ని దానాల కంటే అన్నదానం ముఖ్యమని ఫౌండేషన్ సభ్యులు రవితేజ తెలిపారు.



## సంగారెడ్డిలో ఘనంగా బక్రీద్ వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని బక్రీద్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు హాస్టల్ గడ్డ సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు, సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పండుగ విశిష్టతను మత పెద్దలు వివరించారు. స్వార్థం, అసూయ, రాగదేశాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని రాతిని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం. అన్ని గుణాల కన్నా దాన గుణమే ఉత్తమం అన్నది బక్రీద్ సారాంశం, పండుగ సందర్భంగా కుర్బాని ద్వారా పేదలకు ఆహారం వితరణంగా ఇవ్వడం, హజ్రత్ ఇబ్రహీం త్యాగా నిలతిని స్వారించుకుంటూ బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదరులు సోదరీమణులకు అందరికీ శుభాకాంక్షలు. త్యాగ గుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగని పూర్తి దాయకంగా తీసుకొని సమైక్యతను సమానత్వాన్ని సాధిద్దామని ముస్లిం మత పెద్దలు వివరించారు. ముస్లింల విశ్వాసం ప్రకారం, ఇజ్రాయిల్ ఇబ్రహీం భగవంతునిపై పూర్తి విశ్వాసం ఉన్న దేవుని సేవకుడు. ఒకసారి ఇజ్రా ఇబ్రహీం తన ప్రాణానికి ప్రాణమైన తన ప్రియమైన ఏకైక కుమారుడిని త్యాగం చేయాలని కలకంటాడు. ఇజాత్ ఇబ్రహీం తన కలను దేవుని సందేశంగా భావించి తన పదేళ్ల కుమారుడిని దేవుని మార్గంలో బలి ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు.అయితే కుమారుని బలి ఇచ్చే సమయానికి కుమారుడికి బదులు మేకను పెట్టి మేకను బలి ఇవ్వాలని అల్లా సూచించాడని చెబుతారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు చిన్న పెద్ద తేడా లేకుండా పండుగ సంతోషంగా జరుపుకున్నారు.

## తూప్రాన్ లో బంద్ నిర్వహిస్తుండగా బిజెపి నాయకుల అక్రమ అరెస్టులు



తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు ఆందోళన.




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ లో జరిగిన అల్లర్లను నిరసిస్తూ సోమవారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తూప్రాన్ పట్టణంలో పోతురాజు పల్లి నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోని హిందువుల హక్కులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు, జరిగిన సంఘటనలు ఓవర్గం తప్పు ఉన్నప్పటికీ కేవలం హిందూ వర్గానికి చెందిన వారిని అరెస్టు చేసి డిమాండ్ కు పంపించడంపై పోలీసు వైఖరి పట్ల తీవ్రంగా మండిపడ్డారు, పోలీసులు ఈ విషయంలో ఏకపక్ష వైఖరిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు, అరెస్ట్ అయిన వారిలో కేవలం హిందువులే ఉండటం సూచనీయమని, దాడికి పాల్పడిన ముస్లింలపై కూడా కేసులు పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు, తూప్రాల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తుండగా ర్యాలీకి అనుమతి లేదంటూ బిజెపి నాయకులను అక్రమంగా తూప్రాన్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్లడంతో పోలీస్ స్టేషన్ పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది అనంతరం పోలీస్ స్టేషన్లో బిజెపి నాయకులు ఆందోళనకు దిగారు, సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ నాయకులను ఉంచి వదిలిపెట్టారు.

## ఆర్రోళ్ళ కార్తీక్ తండ్రి ఆరోల్ల మాణిక్యం కు సంబంధించిన సర్టిఫికెట్లు పోయినవి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా: సదాశివపేట పట్టణంలో అర్రోల్లా కార్తీక్ ఎస్ ఓ. అరోల్ల మాణిక్యం, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి: కూలి, ఆర్ ఓ. హెచ్ ఎన్ ఓ. 3-7-83/105/2/ఏ, రవీంద్ర నగర్ కాలనీ, సదాశివపేట టౌన్, సంగారెడ్డి జిల్లా, టీ.ఎస్.. ఆధార్ కార్డు నెంబర్ 8807 3188 6893 అనే నేను సదాశివపేట టౌన్ మరియు మునిసిపాలిటీ మరియు మండలం, సంగారెడ్డి జిల్లాలో గల సర్వే నంబర్.1022 లోని 125 చ. గజాల విస్తీరంగల ప్లాట్ నెంబర్ - 5 కు యజమానినని తెలియజేస్తున్నాను దానిని గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం 9290/2021 ద్వారా నా తల్లి అర్రోల్ల విజయలక్ష్మి నుండి గిఫ్ట్ డీడ్ చేసుకున్నాను. నేను సదాశివపేట నుండి సంగారెడ్డి కి వెళ్దామని ద్విచక్ర వాహనంలో నా డాక్యుమెంట్లు పెట్టుకుని వెళుతుండగా 9290/2021 గల డాక్యుమెంట్లు ను నేను పోగొట్టుకున్నాను మరియు కనబడకుండా పోయినది. అట్టి డాక్యుమెంట్ గురించి అన్వేషించి, విచారించగా అది నాకు దొరకలేదు , ఈ డాక్యుమెంట్ దొరికిన వారు దిగవా తెలిపిన ఫోన్ నెంబరుకు తెలుపగలరు సెల్.8790619099

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు



రాయల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పేర్కొన్నారు. త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులుందరికి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపినారు.

## నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో సాయి బాబా ఫంక్షన్ హాల్ ఆదివారం బోరంచ గ్రామానికి చెందిన దండు పాండు(ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్) కొడుకు సంతోష్ కుమార్ ప్రథమ పుత్రిక నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర కార్యనిర్వహణ మరియు జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ మరియు జిల్లా కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిష్తి పాల్గొని కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానూర్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్,బోరంచ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, అంబేద్కర్ పూలే సేవ సమితి బృందం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని బిజెపి ప్రభుత్వం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలకు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు విమర్శించారు. సంగారెడ్డి లోని కేవల్ కిషన్ భవన్ లో సోమవారం సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయని ప్రభుత్వం బిజెపి అని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వని వాళ్లకు ఉన్నటువంటి హక్కులను కూడా తొక్కేసిన ప్రభుత్వం బిజెపి అని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితుల్లో పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు 12 నుంచి 14000 రోజు పని చేస్తే వచ్చే వేతనంలో ఒక నెలకు ఆ యొక్క కార్మికుడికి ఏ మాత్రం సరిపోదని ఆయన తెలిపారు. సంగారెడ్డి పటాన్చెరు ఉన్నటువంటి పరిశ్రమలకు పని చేస్తున్నటువంటి కార్మికులకు కనీసం రోజుకు 300 ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రస్తుత ధర్నంలో సింగిల్ బెడ్ రూమ్ 6000 రూపాయలు ఉంటుంది అలాంటప్పుడు నిత్యవసర సరుకులు కొండకి కురుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో కార్మికుడు ఏమి తినాలి ఎలా పని చేయాలి? ఎలా ఇంటి ఎద్దులు కట్టాలి అని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమల్లో ఉంది కాబట్టి కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేశం నాయకులు బాగారెడ్డి రమేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నిండు గర్భిణి మహిళకు రక్తదానం చేసిన యువకుడు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిండు గర్భిణి మహిళలకు అత్యవసరంగా రక్తం అవసరం అయితే సంగారెడ్డి మున్సిపాలిటీ కంప్యూటర్ ఆపరేటర్ రాజు గౌడ్ సోమవారం రక్తదానం చేశారు. గర్భిణీ మహిళకు రక్తం తక్కువగా ఉండటంతో ఏ పాజిటివ్ బ్లడ్ కోసం జన జాగృతి సంస్థ అధ్యక్షుడు కృష్ణను సంప్రదించారు. ఆయన తెలిసినా యువకులకు అందరికీ ఫోన్లో చేసి మాట్లాడారు ఏ పాజిటివ్ బ్లడ్ కోసం నిండు గర్భిణీ కావాలని అందరికీ ఫోన్ చేసి మాట్లాడిన ఎవరికి దొరకలేదు కాబట్టి రాజు గౌడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సమాజంలో రక్తం ఇవ్వడం అనేది ఎంతోమందికి ప్రాణాలను కాపాడుతుందని రాజు గౌడ్ తెలిపారు.



# ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి



కూసుమంచి వాస్తవ తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్ఎన్పీడీసీఎల్) పరిధిలో ప్రతి సోమవారం 'విద్యుత్ ప్రజావాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కూసుమంచి ఏడీఈ కోక్యా నాయక్ తెలిపారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీసుల్లో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సంస్థ వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. దీనికోసం కన్స్యూమర్ రిసెప్షన్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సమస్యనూ నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామనీ, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మల్కాజ్గిరి ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత నాది: ఎంపీ ఈటల రాజేందర్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : మల్కాజ్గిరి నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఆర్యుబి, భూగర్భ డ్రైనేజీ, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ వంటి అనేక సమస్యలు పరిష్కరించేందుకు తాను ప్రజలతో ఉంటానని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఎంపీగా తనను గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన బాధ్యత అని వారి సేవకుడిగా నిరంతరం వారికి అందుబాటులో ఉంటానని అన్నారు. వినాయక నగర్ కార్పొరేటర్ రాజలక్ష్మి ఆధ్వర్యంలో మున్నూరు కళ్యాణ మండపంలో సోమవారం వినాయక నగర్ డివిజన్ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఈటలను సత్కరించారు. డివిజన్ పరిధిలో నెలకొన్న రైల్వే వంతెనెల సమస్యలు, కలుషిత చెరువులు, నాళాల అభివృద్ధి మొదలగు సమస్యలను పరిష్కరించాలని ఈటెలకు ఆమె వినతి పత్రం ఇచ్చారు. దీనిపై ఈటెల స్పందించి మల్కాజ్గిరి లో నెలకొన్న అనేక సమస్యల్ని పరిష్కరించే బాధ్యత తన దన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నాయకుడిగా తన బాధ్యత అన్నారు. వచ్చే ఐదు ఏళ్లలో మల్కాజ్గిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు మహిళలు తెదేపా నాయకులు ఈటలను సత్కరించి వారి కాలనీలో నెలకొన్న సమస్యలను ఆయనకు



వివరించారు. వాటిని పరిష్కరించే బాధ్యత తనదని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్, రాష్ట్ర బీసీ నాయకులు గణేష్ చారి, సీనియర్ నాయకులు వడ్డీ సుబ్బారావు, ఓం ప్రకాష్, నవీన్ , సాయి సురేష్, శ్రీకాంత్, నరసింహగౌడ్ , జగదీష్ , గోపాల్, నరేందర్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం కూసుమంచి

ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన నీట్-యూజీ ఎంట్రన్స్ లో అవకతవ కలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలను ఉన్న దేశ ప్రధాని మోదీ స్పందించక పోవడన్ని నిరసిస్తూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను స్థానిక కొత్త మున్సిపలిటి నందు దగ్ధం చేయడం జరిగిందని పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా ,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ అన్నారు. బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని నరేంద్ర మోడీ ప్రభుత్వం పై వారు మండి పడ్డారు. నిట్ పరీక్ష ఫలితాలలో 67 మందికి మొదటి ర్యాంకు ఎలా? నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకం గా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తోందన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థు లు 720 మార్కులు సాధించడం చూస్తే.. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమ వుతోందన్నారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలన్నారు అలాగే మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులు సంజాయిషీ చెప్పాలని కేంద్రం ప్రభుత్వన్ని డీమాండ్ చేశారు.నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు




కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని మరియు కోచింగ్ సెంటర్లు పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పెపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వన్ని వారు డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా నాయకులు కరుణ్, కార్తీక్, మణికంఠ, విష్ణు, నరేందర్, లాల్ పాషా, రాకేష్, భూమిక,కావ్య, స్పందన, అఖిల, అనూష తదితరులు పాల్గొన్నారు. విప్లవభినందనలతో. పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్.ఫోన్ నెంబర్ :7396695586

# జెర్రిపోతుల అంజనీ ని ఘనంగా సన్మానించిన సంకల్ప స్వచ్ఛంధ సేవా సంస్థ



వాస్తవ తెలంగాణ న్యూస్ : ది.16.06.2024 ఖమ్మం నగరంలోని సంకల్ప స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్వర్యంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం ఎసిపి యస్.వి.రమణమూర్తి గారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి సంవత్సరం రక్తం ధాన శిబిరం ఏర్పాటు చేస్తున్న జెర్రిపోతుల అంజనీ అభినందించారు.. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.. అనంతరం జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న రక్తదానం శిబిరంలో రక్తం డోనేషన్ చేస్తున్న ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు..ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంధ సేవా సంస్థ ట్రెజరర్ ఆర్.రవిచందర్, సభ్యులు పి.అనిత, ఉదయ్ భాస్కర్, పావని తదితరులు పాల్గొన్నారు..

# ఈద్గా లలో ఘనంగా నిర్వహించిన బక్రీద్ ప్రార్థనలు.



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ జవహర్ నగర్ : మేడ్చల్ జిల్లా, కాప్రా మండల స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో గల ఆయా.. ఈద్గా లలో బక్రీద్ ఈదుల్ జూహ ప్రార్ధన లు ప్రశాంతంగా జరిగినాయి. ది: 17-06-2024 సోమవారం రోజున వెంకటేశ్వర కాలనీలోని పాత ఈద్గా లో ఇమామ్ ఎండి సాబేర్ మరియు ఎండి. ముజాహ్ద్ ఆలం, వికలాంగుల కాలనీలోని నయా ఈద్గా లో ముఫ్తీ జావేద్ మౌలానా మరియు సుల్తాన్ మౌలానా, అంబేద్కర్ నగర్ ఈద్గా లో హాఫిజ్ ఎండి. ముఫ్తీ సర్వర్ సాబ్ , మల్కారం ఈద్గాలో ఇమామ్ షైబాజ్ ఆలం, ఫరానగర్ ఈద్గా లో ఇమామ్ ఎండి సాబిర్, అరుంధతి నగర్ ఈద్గా లో ఇమామ్ మాషక్ హుక్ జమ, వైయస్సార్ నగర్ డంపింగ్ యాడ్ ఈద్గా లో హాఫిజ్ ఇమామ్ ముర్తుజా ఆలం సబ్,... సమక్షంలో ప్రార్థనలు జరిగాయి. ఈ పై కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎండి పాషామియా కార్యదర్శి అల్లా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించడం జరిగింది. హకీమ్ ఖాన్ సాబ్, షేక్ అహమద్, షేక్ షఫీ, ఎండి వహీద్, మౌలానా ఖాద్రి, మౌలానా, షేక్ ఇస్మాయిల్, షేక్ హబీబ్, టీ మస్తాన్, ఉమర్ దరాస్, సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, అఫ్జల్ ఖాన్, సయ్యద్, అఫ్జల్, అఖ్తర్, ఎండి. ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, అహ్మద్ , %= వీ్రా% డాక్టర్ యూసుఫ్, ఎండి మోయిన్, ఎండి కలీం, ఎండి నూరుద్దీన్ ఫారూఖ్, ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఎండి కరమ్ ఖాన్, హసన్, ఎండి జావీద్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగిసినందుకు పూర్తి స్థాయిలో సహకరించిన పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో సాయి బాబా పంక్షన్ హాల్ ఆదివారం బోరంచ గ్రామానికి చెందిన దండు పాండు(ఖేఢ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్) కొడుకు సంతోష్ కుమార్ ప్రథమ పుత్రిక నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ , ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య పాల్గొని కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ నరసింహులు ఎస్ టి ఐ నందలాల్. మెకానికల్ ఇంజనీర్ దశరథరావు వట్టిపల్లి పీఠాధిపతి ముకుంద రావు గారు. చిస్థిరాములు. చంద్రప్ప డిసిసి బ్యాంక్ మేనేజర్ వెంకటేశం ఆర్టీసీ ఉద్యోగులు.. కిషన్ ప్రసాద్. మూధ విట్టల్. ఉస్మాన్ భాష. నెహ్రూ బీరయ్య రవి అనిత సంగీత

# డయాలసిస్ పేషెంట్ కు పేషెంట్ కు సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం.



వాస్తవ తెలంగాణ -ఘట్ కేసర్ : సామాజిక సేవ లక్ష్యంగా ఆపదలో ఉన్న నిరుపేదలను తమ సంస్థ నిరంతరం ఆదుకుంటుందని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వై సుందర్ రావు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లోని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో డయాలసిస్ బాధితుడికి రూ. 15 వేల విలువ గల చెక్కును అందజేశారు. వరంగల్ జిల్లా, పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన గ్యార సోమయ్యకు రెండు కిడ్నీలు పాడై ఉప్పల్ లోని టీ. ఎక్స్. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. 2 కిడ్నీలు పాడై జీవితకాలం డయాలసిస్ చేసుకోవాల్సి ఉందని, అతని తక్షణ అవసరాల నిమిత్తం తమ సంస్థ ద్వారా రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. సామాజిక సేవ లక్ష్యంగా పనిచేస్తున్న తమ సంస్థలో సభ్యులై నిరుపేదలని ఆదుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జంపాల రమేష్, సోమయ్య, ఐలయ్య, వీరారెడ్డి, దేవేందర్, లింగస్వామి, బంగారు బాబు, మల్లికార్జున రావు, వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు తరాల ఆత్మీయ కలయిక

కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఐదు తరాల ఆత్మీయ కలయిక కుక్క నరసమ్మ. కుటుంబ సభ్యులు 90 అందరి కలయిక కూసుమంచి మండలంలోని ఓ మామిడి తోట లో వేదికైన ఒక్క తరం, రెండు తరాలు లేదంటే మూడు తరాలు చూస్తారు ఎవరైనా కానీ ఈ బామ్మ ఏకంగా ఐదు తరాలు చూడడమే కాకుండా 100 సంవత్సరాలు జీవించి ఎటువంటి అనారోగ్యం లేకుండా ఆనందంగా గడుపుతోంది. కుసుమంచి మండలం ముత్యలగూడెం గ్రామానికి చెందిన కుక్క నరసమ్మ – పుల్లయ్య దంపతులకి ఎనిమిది మంది సంతానం. ఐదుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు. వాళ్ళ పిల్లలు, వారి వారి పిల్లలు, అల్లుళ్ళు, కోడళ్ళు మొత్తం కలిపి 90 మంది కుటుంబం గా ఎదిగారు. వారిలో కొంతమంది ఉద్యోగ రీత్యా ఎక్కడెక్కడో స్థిర పడ్డారు. పుల్లయ్య వారి మధ్య లేకపోయినప్పటికీ నరసమ్మ ను కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ఇంత వయస్సులో నరసమ్మ ఎటువంటి అనారోగ్యం లేకుండా ఉండడమే కాక 100 సంవత్సరాలు నిండడంతో అందరిని ఒక చోట చేర్చాలనే ఆలోచన రావడం తో అందరికి చెప్పుకున్నారు. సోమవారం రోజు వారందరూ కలయికకు మండల పరిధిలోని ఓ మామిడి తోట వేదికైంది. ఇతర రాష్ట్రాల్లో ఉ



న్నవారు అందరూ రావడంతో తోటంత్త కళకళలాడింది. రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపి అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఆటపాటలతో అల్లరించారు. నరసమ్మ తన మనుమల్లు, మనుమరంధ్రు, ముని మనుమల్లలు తో మాట ముచట్లడుసింది. ఈ ఆనందం తో ఇంకా కొంత కాలం పాటు నాకు ఎటువంటి అనారోగ్యం రాదని చెబుతోంది నరసమ్మ.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మాన-గార్ మండలం పరిధిలో మొగ్ధంపూర్ గ్రామానికి చెందిన నల్లోల మొగుల్లయ్య కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్,రేగోడ్ జడ్పీటీసీ యాదగిరి,మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు రషీద్, మాజీ ఎంపీటీసీ రవి,సిమన్ స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరడమ్మ తల్లి గుడి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మాన-గార్ మండలం పరిధిలో పుక్కుర్తి గ్రామంలో గల ఊరడమ్మా తల్లి గుడి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ పాల్గొని ఊరడమ్మా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా గ్రామ పెద్దలు పోతుల సంగారెడ్డి,పోతుల మైపాల్ రెడ్డి సురేష్ షేట్కార్ వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, రషీద్, సంగమేష్ పటేల్, సంతోష్ పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత య-ువకులు తదితరులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ పై అభినం చాటుకున్న మార్పల్లి గ్రామస్తుడు బండి హరికృష్ణ



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: దేశం వ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో విజయం సాధించిన జహీరాబాద్ పార్లమెంట్ సురేష్ షేట్కార్ వారికి శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన ఆందోల్ నియోజకవర్గం రేగోడ్ మండల్ మార్పల్లి గ్రామానికి చెందిన పుట్టుకతో వికలాగుడు అయినా బండి హరికృష్ణ సురేష్ షేట్కార్ పై అభిమానం తో ఈరోజు వారి స్వగృహానికి వచ్చి సురేష్ షేట్కార్ వారికి శుభాకాంక్షలు తెలుపగా సురేష్ షేట్కార్ స్వయంగా దగ్గర కు వచ్చి హరికృష్ణ కు శాలువాతో సన్మానిచ్చి యోగ క్షేమం అడిగి తెలుసుకొవడం జరిగింది.

# బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయుల్ని ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లీ,తండ్రులు



మా పిల్లల్ని మీ బడికి పంపుతాం సరే...మరి మీ పిల్లల్ని ఏ బడికి పంపుతారు సారు...? సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ : అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక హక్కుగా అందించాలి ప్రతి ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలనూ ప్రభుత్వ బడులోనే చేర్పించాలి ఈ విషయంపైన జిల్లా కలెక్టర్ చొరవ చూపించాలని మార్పు మన జిల్లా నుంచే మొదలు కావాలి అన్ని ఉమ్మడి మెదక్ సంగారెడ్డి జిల్లా ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసరం ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నపుడు విద్యార్థుల తల్లీ,తండ్రులు మా పిల్లల్ని మీ ప్రభుత్వ బడులో చేర్పిస్తాం మరి మీ పిల్లల్ని ఏ బడిలో చేర్పిస్తారు అన్ని ప్రశ్నిస్తున్నరాని ఆయన అన్నారు. మీ పిల్లల్ని ఏమో ప్రైవెట్ స్కూల్ కార్పొరేట్ స్కూలల్లో చేర్పించండి మా పిల్లల్ని ఏమో ప్రభుత్వ బడులో చేర్పించాల అన్ని విద్యార్థుల తల్లీ,తండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మాటలు వినలేక ఇయ్యింది గ్రామల్లో ఉపాధ్యాయులు తూ తూ మంత్రాంగ బడిబాట కార్యక్రమాని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో నెలకు 60 వేల రూపాయలు పైచిలుకు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు కేవలం 10 వేల రూపాయల జీతానికి పనిచేసే ప్రైవెట్ పాఠశాలలో ఉపాధ్యాయుల దెగ్గరకి వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారు బాగానే చదువుతున్నారా అన్ని అడగడం చాలా ఆచార్యకారంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితితులు మారాలి అంటే గ్రామస్థాయి నుంచి ఉండే ఉపాధ్యాయుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగువేసి వారి వారి గ్రామల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరచుకొని ప్రతి ఒక్క విద్యార్థిని ఆయా గ్రామలల్లో ఉండే బడిలోనే చేర్పించే విదంగా చొరవ చూపించాలని ఆయన పేర్కొన్నారు. మెరుగైన విద్యా నిరుపేద అనగారిన విద్యార్థులకు అందాలంటే కింది స్థాయి నాయకుల నుంచి పెద్ద స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరు తమ విధిగా భావించి వారి పిల్లల్ని ప్రభుత్వ బడులోనే చేర్పించాలని ఆయన అన్నారు.

# మాజీ మంత్రి శ్రీ జోగి రమేష్ ఇంటి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం యడ్లపల్లి

వాస్తవ తెలంగాణ: (పెడన) బడుగు బలహీనవర్గాలకు చెందిన నాయకుడు, మాజీ మంత్రి మరియు పెనమలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త జోగి రమేష్ గారి ఇంటి పైన తెలుగుదేశం పార్టీకి చెందిన అల్లరి మూకల రాళ్ల దాడి చేయడం హేయమైన చర్య..!ప్రజా స్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు మాజీ మంత్రివర్యులు మరియు పెనమలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త శ్రీ జోగి రమేష్ గారు తన కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్న ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్ లో ఉన్న నివాసంపై తెలుగుదేశం పార్టీకి చెందిన అల్లరి మూకలు ది (16-06-2024) ఆదివారం రాళ్ల దాడి చేసి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ఆదివారం మధ్యాహ్నం ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్ లో ఉన్న మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ గారి స్వగృహానికి నేరుగా ఒక కారులో చేరుకున్న అగంతకులు, కారులో తెచ్చుకున్న పదునైన రాళ్లతో జోగి రమేష్ గారిని లక్ష్యంగా చేసుకొని రాళ్ల వర్షం కురిపించారు. మాజీ మంత్రివ-ర్యులు ఇంటి వద్ద కాపలా ఉన్న నిస్సహాయుడైన పోలీస్ కానిస్టేబుల్ పై సైతం దురుసుగా ప్రవర్తిస్తూ అతని నెట్టివేసి మరి దుండగులు రాళ్ల దాడి చేయటం స్థానిక ప్రజలు నివ్వెరపోయారు. పోలీసుల పైనే



తిరగబడుతుంటే సామాన్య ప్రజల భద్రత సంగతి ఏంటి. బడుగు బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి జోగి రమేష్ గారి పైన ఇలా దాడులు చేయడం ఎంతవరకు సమంజసం పట్టపగలే యదేచ్చగా ఇలా దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో తెలుస్తుంది రాజకీయ పార్టీలు గెలుపోటములు చెందటం సహజం కానీ ఇలాంటి దాడులకు చోటు లేదు, తక్షణమే పోలీస్ ఉన్నతాధికారులు రాళ్లదాడి ఘటన పైన దర్యాప్తు జరిపి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున

# షార్ట్ సర్క్యూట్ వల్ల చీరాల రైల్వే స్టేషన్లో చెలరేగిన మంటలు





బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల రైల్వే స్టేషన్ నందు షార్ట్ సర్క్యూట్ వల్ల నాలుగు , ఐదవ ప్లాట్ ఫామ్ మీద చాలా రేగిన మంటలు అదే సమయంలో ఐదో నెంబర్ ప్లాట్ ఫారం మీద గూడూరు విజయవాడ పాసింజర్ ట్రైన్ ఆగి ఉంది అధిక శబ్దంతో నిప్పురవ్వలు రావటం వలన భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు దీనిపై స్టేషన్ అధికారులు స్పందించి వెంటనే స్పందించి మంటలు చెలరేయకుండా చర్య తీసుకున్నారు

# త్యాగానికి మించిన భక్తి మరొకటి లేదు బక్రీద్ పర్వదినం విశిష్టత.







కర్నూలు జిల్లాఆలూరు జూన్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు ఈద్గా మైదానంలో హజ్రత్ ముస్లిం భక్తులను ఉద్దేశించి బక్రీద్ పర్వదినం యొక్క ముఖ్య అంశాలను బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ కు అత్యుత్తమ ఆరాధన దినం ఈ బక్రీద్ పర్వదినం అన్నారు. అదేవిధంగా నరకం నుంచి విముక్తి పొంది స్వర్గం ప్రాప్తించాలని చనిపోయిన వారిని స్మరిస్తూ ముందు రోజు పెద్దల పండుగ చేసుకుంటారు జిల్ హజ్ నెలలో 9వ రోజున ఆ రఫ్ ఆ అనే మహన్విత దినంగా భావిస్తారు. అల్లాహ్ వద్ద ఆరఫా కంటే ఉత్తమమైన రోజు మరొకటి లేదు. నరకాగ్నిలోని వారిని అత్యధికంగా విముక్తి కలిగించేది వాస్తవ తెలంగాణ. నాడు ఉపవాసం ఉండి అల్లాహ్ ను ఆరాధించిన వారికి గడిచిన ఏడాది రాబోయే ఏడాదిలోని పాపాలన్నీ క్షమిస్తాడని ముస్లింల ప్రగాఢ విశ్వాసం. ఆరోజు ముస్లింలు మహత్తర సందేశం కలిగిన శుభ దినంగా పరిగణిస్తారు. చిత్తశుద్ధి సంకల్పంతోనే పుణ్యఫలం. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం ప్రతి ముస్లిం జీవిత కాలంలో ఒక్కసారి అయినా చేసి తరించాలనుకునే హజ్ యాత్ర ఈ మాసంలోనే వస్తుంది. జిల్ హజ్ నెలలో ఆర్థిక స్తోమత ఉన్నవారు హజ్ యాత్రకు వెళ్తారు సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో మసీద్ అల్హా రాం లోని చుట్టూ ఏడు ప్రదక్షణలు చేస్తారు. అయితే కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఎలాంటి స్వార్థపూరిత ఆలోచనలు లేకుండా రాగద్వేషాలని వదిలేసి ఈ యాత్ర చేయాలని నియమం ఉంది. మనిషి మానవతను వ్యాప్తి చేయాలనేదే ఈ నియమం వెనక అంతర్లీనంగా ఉన్న అర్థం. ఆర్థికంగా లేని వారు ఇళ్ల వద్దనే కుర్బానీలు ఇస్తారు అది కూడా లేకుంటే రెండు రకాలు నమాజ్ ఆచరించి దయామయుడు అయిన అల్లాహ్ ను ఆరాధించి హజ్ కుర్బానీలు చేసినా వారితో సమానంగా పుణ్యఫలాన్ని పొందుతారు. అల్లా తన దాసుల చిత్తశుద్ధి సంకల్పాన్ని మాత్రమే చూసి వారిపై అనంత కారుణ్యాన్ని ప్రసాదిస్తాడు బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం కూడా అదే అని ఆయన అన్నారు. బక్రీద్ పండుగకు త్యాగనిరతియే ఆదర్శం.దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఖలీలుల్లా దంపతులకు తమ 80 వ ఏట అల్లాహ్ ఇస్మాయిల్ ను మగ సంతానం గా ప్రసాదించారు. ఇబ్రహీం ఎంతో ప్రేమైనా ఇస్మాయిల్ ను దేవుడు పేరిట త్యాగం చెయ్యాలని స్వప్నంలో ఆజ్ఞ వస్తుంది. దీంతో అడివిలోని ఏకాంత ప్రదేశానికి కుమారుడు ఇస్మాయిల్ ను తీసుకువెళ్లారు. అప్పుడు ఇస్మాయిల్ తండ్రి తిని చూసి దైవానికి సమర్పించేందుకు నన్ను ఇక్కడకు తెచ్చావా తండ్రి? అంటూ ప్రశ్నించిన నా ఇస్మాయిల్ కు అవును అని సమాధానం చెప్పాడు తండ్రి. అది విని తనపై ఉన్న ప్రేమ పాశం నిన్ను అలా చేయనివ్వదు కళ్ళకు గంతలు కట్టుకొని వెంట తెచ్చిన ఖడ్గంతో బలిదానం ఇవ్వాలని ఇస్మాయిల్ చెబుతారు. ఇబ్రహీం మూడుసార్లు ప్రయత్నించిన బాలుడి గొంతు తగదు. అసహనంగా కత్తిని పక్కకు విసిరిగా అది రాతి గుండు పోయి పడి రెండు ముక్కలుగా గుండు కావడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆ సమయంలో ఇబ్రహీం మానవుని శరీరము తెగని ఈ కత్తి రాతిగుండును రెండు ముక్కలు చేయడం ఆశ్చర్యంగా ఉందని ఆయన అన్నారు. అదే సమయంలో దైవదూత జీబ్రాయిల్ ప్రత్యక్షమై ఇబ్రహీంతో అల్లా పెట్టిన అగ్ని పరీక్షలో నెగ్గావు అల్లా స్వయంగా పెంచిన బలమైన పొట్టేలును స్వర్గం నుండి వెంట తెచ్చాను నీ కుమారుడికి బదులుగా దీన్ని జుబా చేయాలని ఆదేశించారు. అప్పటి జుబాని కుర్బానీ గా పిలుస్తారు నేటి ముస్లిమ్ సోదరులు నాటినుండి ప్రళయం వరకు బక్రీదు పండుగ నాడు ఆర్థిక స్థోమత కలిగిన ప్రతి ఒక్కరు పొట్టేళ్లను జుబా చేసి తండ్రి కుమారుల త్యాగాలను స్మరించుకోవాలని హదీస్, ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ లో చెప్పబడిందే నీ ఆయన అన్నారు. ఈ ఆరాధనలో పట్టణంలోని ముస్లిం సోదరులు మరియు చుట్టుపక్కల గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొని తమ సోదర భావాలను ఒకరికొక రాలింగణం చేసుకొని

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028